విషయము నెం. 17.

రి.క. నెం : 627/87 హెచ్ - 2

విషయము:- లేఔట్లు - సర్వే నెం: 119, 121, 122/2 మరియు 123/2 - చినముషిడ వాడ గ్రామములో శ్రీ ఎమ్. చినయ్య మరియు తదితరులు పెట్టిన లేఔటు ఆమోదము గురించి.

---

సర్పంచ్, చినముషిడ వాడ గ్రామ పంచాయతీ వారి కార్యాలయపు లేఖ తే: 30-1-87 ది ద్వారా శ్రీ ఎమ్. చినయ్య మరియు తదితరులు చినముషిడివాడ గ్రామములో సర్వే నెం: 119, 121, 122/2 మరియు 123/2 లో గల 7.28 ఎకరముల విస్తీర్ణముగల భూమికి లేఔటు ఆమోదము కొరకు పంపియున్నారు.

ఈ ప్లానులను క్షుణ్ణముగా పరిశీలించి కనుగొనిన దేమనగా ఈ ప్రతిపాదించిన లేఔటు మాస్టరు ప్లాను పరిధిలో లేదు. మరియు అర్బన్ ఎగ్లోమరేషన్ పరిధిలోకి రాదు. ఈ ప్రతిపాదించబడిన లేఔటు లో ఉన్న భూమి నగరాభివృద్ధి సంస్థ భూ అధిగ్రహణలో లేదు. ఈ లేఔటు అతకు రోడ్డు నుండి ఉన్నటువంటి సన్నని త్రోవను కలిగియున్నది. మండల రెవెన్యూ అధికారి ఈ లేఔటు భూములను తడి/ఎండిన భూములుగా విభజించి చెప్పెను. ఈ లేఔటు ఎప్రోచ్ రోడ్డును వేయు విషయములో నిరభ్యంతర పత్రము గూర్చి మండల రెవెన్యూ అధికారి సర్వే నెం: 159లో ఉన్న గెడ్డ గుండా రోడ్డు వేయుటకు కావలసినంత స్థలము ఉన్నదనియు అందుకు ఎటువంటి అభ్యంతరము వారికి లేదని తెలిపెను.

నెక్యురల్ లెవెల్లో ప్రజలకు అవసరమైన సదుపాయములను దృష్టిలో పెట్టుకొని 270 ఎకరముల విస్తీర్ణము గల స్థలమునకు ఒక నెక్యురల్ ప్లానును తయారు చేయడమైనది. ఇంకనూ విశాలమైన రోడ్ల నెట్ వర్కును ఈ ప్రదేశముకు తయారు చేయడమైనది.

చినముషిడివాడ గ్రామములో ఉన్న సర్వే నెం: 119, 121, 122/2 మరియు 123/2లో గల 7.28 ఎకరముల భూమికి ప్రతిపాదిత లేఔటును తయారు చేయడమైనది. ఈ లేఔటు యొక్క విశిష్టతలు ఈ క్రింది నీయబడినవి.

ఈ లేఔటుయొక్క విస్తీర్ణము - ఎక : 7.28

| | | | | |
|---|---|---|---|---|
| ప్లాట్లు కొరకు కేటాయించబడిన స్థలము | - | ఎక : 4.38 | - | 60.16 శాతము |
| రహదారుల కొరకు కేటాయించబడిన స్థలము | - | ఎక : 2.17 | - | 29.80 శాతము |
| పార్కుల కొరకు కేటాయించబడిన స్థలము | - | ఎక: 0.73 | - | 10.04 శాతము |
| | | ఎక : 7.28 | - | 100 శాతము |

ప్రపోజ్ చేయబడిన ప్లాట్లు — 78, 40×60, 45×60 & 30×60
ప్లాట్లయొక్క కొలతలు — ~~40 అడుగులు — 60 అడుగులు~~ మరియు, లేఔటు ఆమోదము కొరకు ఉన్న షరతులకు లోబడి ఈ ప్రతిపాదిత లేఔటు ఆమోదము కొరకు ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందు ఉంచడమైనది.

17.

17. మార్గదర్శక సూత్రములు పరిధిలో యున్న భూ విభజన పథకమును ఆమోదించ
వలసినదిగా ఉపాధ్యక్షుల వారిని నియామకము చేయుచూ తీర్మానించడమైనది.

అధ్యక్షులు.